'రాక్షసులు బాగా పసిగట్ట గలరు. అందులో మనుష్యులను ముఖ్యంగా పసిగట్టుతారు' అని శబరవాడు చెప్పాడు.

'మరి రాత్రిళ్ళు తప్పించుకోవడము ఎలాగ' అని శివసాయకుడు అడిగాడు.

'అదే కష్టం. మనిషి వాసనలేకుండా ఒంటికి పసరు పూసుకుంటే కొంతవరకు నయం' అని శబరవాడు చెప్పాడు.

'సరే' అని శివసాయకుడు శబరవాని దగ్గరనుంచి వేరు పుచ్చుకొని అడవిలో ప్రవేశించడానికి సిద్ధమయాడు. గుర్రానికి బాగా తిండిపెట్టి కత్తీ, డాలూ, విల్లూ బాణాలూ సిద్ధంచేసుకొని ఒకనాటి ఉదయం బయలుదేరి అడవిలో ప్రవేశించాడు.

శివసాయకుడు ఆ పగలల్లా గుర్రంమీద పోతూ ఉండి వెళుతున్నాడు. దారిలో అడవిమనుషులేమీ అతనికి కనిపించ లేదు కాని చెట్లమీద చిన్న చిన్న పక్షులు మాత్రం తమ పాటలు పాడుతూ ఉన్నవి. ఆ పక్షులు శివసాయకుణ్ణి చూసి 'అయ్యో, అయ్యో, [illegible] మనిషి వచ్చాడు' అని [illegible] గట్టిగా అరిచినవి. శివసాయకుడు వాటి [illegible] పాటలు వింటూ వెళుతున్నాడు. ఎత్తైన పెద్ద [illegible]. పొదలలోనుంచి దారిచేసుకొంటూ [illegible] కొట్టి దారి చేసుకొంటూ ఆ రోజు అడవిలో చాలా దూరం వెళ్ళాడు. చీకటి పడింది. [illegible] ఏమీ అతనికి కనిపించడము లేదు. [illegible] గుర్రాన్ని కట్టివేసి అక్కడ నేల బాగుచేసుకొని కొంతసేపు నిద్రపోయాడు. కొంతసేపైన తరువాత నిద్రలేచి చూచేసరికి దారెవరో [illegible].

‘మళ్ళీ వస్తావు కదూ’ అంది మణిమాల.

‘వస్తా’ అన్నాడు వినాయకుడు.

‘ఎప్పుడంటా’ అంది మణిమాల.

‘ఎప్పుడంటా’ అన్నాడు వినాయకుడు.

మణిమాల దిక్కుమొహం వేసుకొని ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది. వినాయకుడు తిన్నగా హిమాలయ పర్వతాల దగ్గిరికి నడిచి వెళుతున్నాడు.

గోపిమాలిని వినాయకుణ్ణి విడిచిపెట్టి ఇంటికివచ్చి అతని మీదనే మనసు పెట్టుకొని ఆలోచిస్తూ కూర్చుంది. సాయంత్ర మైంది. తాను పంపిన పక్షులు తిరిగిరాలేదు. వినాయకుడు అడవిలో పెద్ద ఆగాడో ఏమో? తోవలో ఎవరైనా రాక్షసులు అడ్డుపడ్డారేమో! వినాయకుడు ఏమైనాడో పాపం అని దుఃఖిస్తూ కూర్చుంది. చీకటిపడింది. ఇంకా పక్షులు రాలేదు. పక్షులు ఎందుకు ఆలస్యం చెయ్యాలి? అతన్ని అడవి చివర దిగబెట్టి గబగబా ఎగిరి ఇక్కడ రావచ్చు కాదూ? ఎందుకు రాలేదు మరి. అని ఎంతో ఆలోచించింది. పోనీ తానువెళ్ళి అడవంతా తిరిగి ఎక్కడైనా కనిపిస్తాడేమో చూద్దామనుకొంది. కాని పక్షులొచ్చి ఏదో వార్త చెప్పకముందు వెళ్ళకూడదనుకొని పక్షులకోసం ఎదురు చూస్తూ ఉంది. ఇంటిలోనే పక్షులు వచ్చాయి. వచ్చి వినాయకుడు దారి తప్పిపోయినట్టూ, తాము ఇంకా వెల్తురు ఉండగానే అడవి అవతలకు వెళ్ళి చూస్తే వినాయకుడు కనపడనట్టూ, మళ్ళీ అతనికోసము వెనక్కివచ్చి అంతటా వెదకినట్టూ ఎక్కడా అతడు కనబడనట్టూ చెప్పినవి. ఈ

పట్టుదలా ఉన్నాయో లేదో తెలుసుకోడానికే మూడు రోజులు కూర్చోబెట్టాను. మూడు రోజులూ నీవు మంచుతో కూర్చు న్నావు. నాకు చాలా సంతోషమైంది. నీకు ఇంద్రజాల మహేంద్రజాల విద్యలు చెప్పుతానులే. ఇక్కడే ఉండిపో' అన్నాడు. శివసాయకుడు 'చిత్తం' అన్నాడు. ముని శివసాయ కుడికి ఒక లేడిచర్మం ఇచ్చి, తినడానికి పళ్ళు ఇచ్చాడు. శివ సాయకుడు పళ్ళు తిన్నతరువాత చలి చెయ్యకుండా ఉండడానికి అతనికి ఒక పసరు పూసుకొమ్మని ఇచ్చాడు. శివసాయకుడు ఆ పసరు ఒంటికి పూసుకొన్నాడు. వెచ్చగా ఉంది. మంచుగుహలో ఉన్నట్లే లేదు.

అప్పుడు కామబాహుడు శివసాయకుడి సంగతంతా చెప్ప మని అడిగాడు. శివసాయకుడు తాను ఇంటినగ్గిరనుంచి బయలు దేరింది మొదలుకొని దేశదేశాలూ తిరగడం, ఒక ముసలివాడు అగుపించి హిమాలయాలకి వెళ్ళమనడం-రాక్షసుల బారి దాటే టట్టు బలవంతుడౌనటు గోపీమోహిని సంగతీ వాళ్ళమ్మానాన్నా సంగతీ చెప్పడం, తాను అడవిలో ప్రవేశించడం. రాక్షసులతో యుద్ధం చేయడం, నదిలో పడిపోవడం. గోపీమోహిని తన్ను నదిలోనుంచి తీసి ఇంటికి తీసుకుపోవడం, అక్కడినుంచి మణి మాల ఇంటికి వెళ్ళడం, మణిమాల అతన్ని పోషించడం మొద లైన సంగతంతా చెప్పాడు.

కామబాహుడు గోపీమోహినిని గురించి అంతా పూర్తిగా చెప్పమని చెప్పించుకొని ఇంకా సంతృప్తిలేక మళ్ళీమళ్ళీ గోపీ మోహిని సంగతి చెప్పమని ఎంతో ఇష్టంతో విన్నాడు. గోపీ మోహిని బతికి బాగా ఉందిగదా అని సంతోషించాడు.

